తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
05, మే, 2026

# కాలగర్భంలో కమ్యూనిస్టులు....

- దేశంలో చెక్కుచెదరని మోడీ చరిష్మా
- బీజేపీ రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్










**వనపర్తి, బ్యూరో మే4 (జనంసాక్షి) :**
దేశంలో ఏ ఎన్నిక వచ్చినా ఫలితం భారతీయ జనతా పార్టీకి సొంతమని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని అన్ని రాష్ట్రాల ప్రజలు బలపరుస్తున్నారని వనపర్తి జిల్లాకు చెందిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**ప్రెస్ నోట్ ముఖ్యాంశాలు :**
కమ్యూనిస్టు కోటలో కమలం కాక: 100 సంవత్సరాల చరిత్ర గల కమ్యూనిస్టుల విధానాలు ఈ దేశానికి సరిపోవని, అందుకే ప్రజలు వారికి చుక్కలు చూపించారని విమర్శించారు. కమ్యూనిస్టుల కంచుకోటల్లో సైతం బీజేపీ జెండా ఎగురవేసిందని గుర్తు చేశారు.

**టీఎంసీ పాలనపై విమర్శలు:** పశ్చిమ బెంగాల్‌లో 1977 నుండి 2011 వరకు సాగిన కమ్యూనిస్టుల దురాగత పాలనను అంతం చేస్తూ మమతా బెనర్జీ అధికారంలోకి రావడం అప్పట్లో సంతోషకరమైనా, గత 15 ఏళ్లుగా టీఎంసీ పాలనలో బెంగాల్ అధోగతి పాలవ్వడం దురదృష్టకరమని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బెంగాల్ ప్రజలు బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఇచ్చారని తెలిపారు.

**ముగిసిన వామపక్షాల కాలం:** పశ్చిమ బెంగాల్‌లో సీపీఎం చిత్తుగా ఓడిపోయిందని, వామపక్షాలకు, టీఎంసీకి, కాంగ్రెస్‌కు ఈ దేశంలో మరో 30 ఏళ్ల వరకు అవకాశం లేదని జోస్యం చెప్పారు.

**రక్షణ - భద్రత:** దేశం కోసం, ధర్మం కోసం ఉగ్రవాదాన్ని అణిచివేస్తూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న మోడీ ప్రభుత్వం వల్లే దేశం సురక్షితంగా ఉందని కొనియాడారు. హిందూ సమాజం చైతన్యవంతమై జాతీయవాదాన్ని బలపరుస్తోందని పేర్కొన్నారు.

?తెలంగాణలో బీజేపీ లక్ష్యం: గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తప్పుడు హామీలకు తెలంగాణ ప్రజలు మోసపోయారని, ఆ పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని అన్నారు. రాబోయే 2029 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం, ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

?చెక్కుచెదరని మోడీ చరిష్మాతో దేశమంతా కాషాయమయం అవుతోందని, అభివృద్ధి మరియు శాంతిభద్రతలు కేవలం బీజేపీతోనే సాధ్యమని మున్నూరు రవీందర్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు





**చిన్నంబావి మే 4 (జనంసాక్షి) :** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన మంత్రి జూపల్లి కృష్ణారావు కు బ్యాండ్ భజంత్రీలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన గృహప్రవేశాలు బడికెల జయమ్మ, సాజిదా మక్బులు, ఆసియా రఫీ ల ఇందిరమ్మ ఇండ్ల దగ్గర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ అనవసరంగా ఎక్కువ ఖర్చు చేసి ఇల్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని ఉన్నదాంట్లోనే సర్దుకుని కట్టుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మేము జీవితంలో ఇండ్లు కట్టుకుంటామా అనే ఊహించలేకపోయామని కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు ఇండ్లు ఇచ్చి ఆదుకొని స్వయంగా మంత్రి గృహ ప్రారంభోత్సవానికి మా ఇంటికి వచ్చి మాకు అండగా ఉన్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. పేదల బతుకులు మారాలంటే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ పోవడమే మా లక్ష్యం అంటూ గ్రామంలోని ఇండ్లు లేని వారి అందరికి విడతల వారిగా ఇండ్లు వస్తాయని ఎవరు అధైర్య పడొద్దని అన్నారు. గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, పెబ్బేటీ రామచంద్రారెడ్డి, కృష్ణప్రసాద్ యాదవ్, అగ్గన్నగారి శ్రీలత రెడ్డి, బాలు యాదవ్, తేజ రెడ్డి, బగ్గారి నరసింహ రెడ్డి, జ్యోతిగౌడ్, సుధాకర్ నాయుడు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దిన్



**కొల్చారం, మే 4,(జనంసాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కొల్చారం ఎస్సై మోహినుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారం జాతీయ రహదారి పైన సోమవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాల విషయమై జాగ్రత్త లు సూచించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్ లు నడిపే వాహన దారులు సీట్ బెల్ట్ ధరించి వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను కలిగి ఉండా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వేబ్రిడ్జ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**వెల్దండ మే 04 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో సోమ వారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వే బ్రిడ్జ్ ను ప్రారంభించారు. నిర్వాహకులు కాడురామ్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, రవీందర్ నాయకులు ఏర్పాటు చేసిన అత్యధిక సాంకేతిక నిర్మాణానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం, మైనింగ్ మరియు తయారీ పరిశ్రమలలో సరుకులు కొనుగోలు లేదా అమ్మకం సమయంలో సమయాన్ని ఆదా చేసి, మోసాన్ని తగ్గించి, డేటాను సేవ్ చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్,డిసిసి ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీను, నాయకులు పర్వత్ రెడ్డి, హరికిషన్, పుల్లయ్య, ఎండి రషీద్, ఈదులపల్లి శ్రీనివాసులు, రఘుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్, ఫుట్ బాల్, హాకీ వేసవి శిక్షణా ప్రారంభం

**వనపర్తి రూరల్, మే 04, (జనంసాక్షి) :** వనపర్తి జూనియర్ కాలేజీ మైదానంలో వాలీబాల్, ఫుట్ బాల్, హాకీ వేసవి శిక్షణా తరగతులు డిఎస్ ఓ సుధీర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, స్కూల్ గేమ్ సెక్రటరీ బి కుమార్ సోమవారం ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమం లో ప్రవీణ్ సాగర్, ఉదయ్, క్రీడా ఉపాధ్యాయులు కోచులుగా ఉంటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్పోర్ట్స్ మినిస్టర్ శ్రీహరి, జిల్లా కలెక్టర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి లకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# అగ్నికి ఆహుతైన దూది దుకాణం

**- షార్ట్ సర్క్యూట్‌తో దూదిపరుపుల దుకాణం దగ్ధం**



**అయిజ మే 4 (జనంసాక్షి) :** అయిజ పట్టణ కేంద్రంలో తెలంగాణ చౌరస్తా సమీపంలోని సోమవారం తెల్లవారు జామున దూదిపరుపుల దుకాణంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగానే రఫీ అనే వ్యక్తికి చెందిన దూదిపరుపుల దుకాణం నుంచి అకస్మాత్తుగా పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దుకాణంలో ఉన్నవన్నీ పరుపులు, దూది వంటి వస్తువులు కావడంతో మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించచక, అప్పటికే దుకాణంలోని సరుకు అంతా కాలి బూడిదయ్యింది. ఈ ప్రమాదంలో సుమారు 3 లక్షల రూపాయల విలువైన సామగ్రి పూర్తిగా కాలిపోయిందని బాధితుడు రఫీ వాపోయారు. తన జీవనాధారం దెబ్బతిందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే తగిన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఆయన అధికారులను వేడుకుంటున్నారు.

# చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**రేవల్లి, మే 04 (జనంసాక్షి) :** ఏదుల మండలం చెన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంత ప్రజల సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థించారు. తదనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సాంస్కృతిక,సాంప్రదాయ పద్ధతిలో ఐక్యంగా చాలా బ్రహ్మాండంగా నిర్వహించడం సుభసూచికం అన్నారు. యాదవ సోదరులను, యాదవ పూజారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, ఉమ్మడి మండల మైనార్టీ నాయకులు అబ్దుల్ మహమూద్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బిచ్చి దాస్, వార్డు మెంబర్లు బత్తుల మల్లయ్య, ఆకుల రాములు, గుంటి దేవరాజ్, తుమ్మలి నాగమల్లయ్య, యాదవ సంఘం నాయకులు బత్తుల ఆశన్న, బాల్ చిన్నయ్య, పుదూరు బాలయ్య, గంగనమోని సుల్తాన్, బత్తుల చిన్న మల్లయ్య, బత్తుల మద్దిలేటి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# బీసీలపై కుట్ర జీవో నెంబర్ 7ను సవరించాలి

**- బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు రాజశేఖర్**



**నారాయణపేట మే 4(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 7ను సవరించాలని బీసీ ఐక్య వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కాలర్ షిప్స్ ఫీజు బకాయిలు. రూ. 10.వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పరోక్షంగా ఫీజులను మొదట విద్యార్థులు చెల్లిస్తేనే అడ్మిషన్లు ఇస్తాం అనడం సరైనది కాదని అన్నారు. ఈ పద్ధతిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని హెచ్చరించారు .ఫీజుల సమస్యలపై ఇంత గొడవ జరుగుతున్న ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రభుత్వం మరొకవైపు కోర్టులు కలిసి ఫీజులు, సంక్షేమం పథకాల ను ఎత్తివేసి కుట్రలు చేస్తు న్నాయని దీనిని బిసి ప్రజలు ఒక సవాల్‌గా తీసుకుంటున్నామని అన్నారు. ఈ స్కీములు కాపాడుకోవడానికి ఎంతటి పోరాడానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆందోళనలను పరిగణంలోకి తీసుకొని ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

# రైతు వారోత్సవాలు ప్రారంభం

**రాజాపూర్, మే 4 (జనంసాక్షి) :** రాజాపూర్ మండలంలోని నాలుగు రైతు వేదికలలో సోమవారం రోజున రాజాపూర్, రంగారెడ్డి గూడా, తిరుమలాపూర్, ఈదగానిపల్లి లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏడు రోజుల రైతు వారోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన రైతు వారం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు తమ తమ క్లస్టర్ పరిధిలో గల రైతువేదికలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రంగారెడ్డిగూడ రైతువేదిక లో హైదరాబాద్ నుంచి వచ్చిన జిల్లా స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ప్రేమ్ సింగ్ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్ పలు అంశాలను వివరించడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో (1) నేల ఆరోగ్య పరిరక్షణ (2) సమతుల ఎరువుల వినియోగం (3) ప్రకృతి వ్యవసాయం వ్యవసాయ యాంత్రీకరణ,(4)అలాగే ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించిన వరి రకాల గురించి వివరించడం జరిగింది. మట్టి పరీక్ష కై మట్టి నమూనాలు సేకరించే విధానం గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ప్రేమ్ సింగ్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ మరియు కూరగాయలవైపు మొగ్గు చూపాలని డ్రిప్పు వంటి మైక్రో ఇరిగేషన్ పరికరాలను, సద్వినియోగపరుచుకోవాలని అధిక ఎరువుల నుంచి నేలను కాపాడుకోవాలని రైతులకు వివరించడం జరిగింది. అలాగే మండలంలో పంట మార్పిడి పద్ధతి అవలంబించాలని ఆయిల్ ఫాం వేసే రైతులు అంతర పంటగా పప్పుధాన్యాలను వేరుశనగ పంట వేసుకోవచ్చని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలనగర్ ఏఎంసీ చైర్మన్ అశ్విని రాజేశ్వర్ రెడ్డి . వ్యవసాయ



విస్తరణ అధికారి దీపిక రంగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ రేవతి , ఖానాపూర్ సర్పంచ్ పూజారి శేఖర్ , సింగమ్మగూడ సర్పంచ్ సభవత్ రాఘవేంద్ర , అగ్రహారం పొట్లపల్లి సర్పంచ్ మాసయ్య, మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు ప్రజలు 200 వరకు పాల్గొన్నారు.అదేవిదంగా రాజాపూర్ రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి శ్రీమతి దీపిక వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమణ , ఇదిగానిపల్లి గ్రామ రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ రెడ్డి ఇదిగానిపల్లి సర్పంచ్ గణేష్ మార్కెట్ డైరెక్టర్ పంచాక్షరి , రైతు సోదరులు పాల్గొనడం జరిగింది. తిరుమలాపూర్ గ్రామ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్ కుమార్ తిరుమలాపూర్, దొండ్లపల్లి గ్రామాల సర్పంచ్ లు రైతు సంఘం నాయకులు పోలేపల్లి యాదయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నాగసానిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**శ్రీరంగాపూర్ మే 4 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ, అన్నదాతలు ఎవరు కూడా అధైర్య పడరాదని, వారు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆమే పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చునని, దళారుల మాటలు నమ్మే మోసపోకూడదు వారు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే అన్నదాతలకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా నిర్వాహకులు ప్రత్యేక దృష్టి దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత, సీఈవో శివ, ఆనంద్ రెడ్డి, రామ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీరనాగమ్మ పండుగకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం



**ఉర్కొండ మే 04, (జనంసాక్షి);** నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామంలో జరుగనున్న వీరనాగమ్మ పండుగకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డా॥సి.లక్ష్మారెడ్డి తన వంతు సహాయంగా రూ25000/- స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ అమరేశ్వర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పరుశ రాములు ద్వార గుడి కమిటీ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతయ్య, బాల్ రాజు, బంటి, గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయండి : వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**వీపనగండ్ల, మే 5 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల వ్యవసాయ అధికారి డాకేసర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయడం శ్రేయస్కరమని, వ్యవసాయ పెట్టుబడులు తగ్గుతాయని లాభాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఆధునిక పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు.రసాయనిక ఎరువుల వాడకండి తగ్గించి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే భూమి సారవంతంగా ఉంటుందని పంటల దిగుబడి అధికంగా ఉంటుందని రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేయాలని సలహా ఇచ్చారు.సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే పోషక విలువలు పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను అందిస్తూ భూమి పోషక విలువలు తెలుసుకొని తదనుగుణంగా ఎరువులను ఎంత మోతాదులో ఉపయోగించాలని తెలుసు కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి అభిలాష్, గ్రామ సర్పంచ్ స్వరాజ్య లక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా విలేకరులను సత్కరించిన తహశీల్దార్ బి.సుగుణ



**ఖిల్లా ఘనపురం 4, మే, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం పాత్రికేయుల ప్రపంచ స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల తహసిల్దార్ బి.సుగుణ మండల విలేకరులను తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వారిని శాలువాలతో సత్కరించడం జరిగింది, అనంతరం విలేకరులను ఉద్దేశించి తహశీల్దార్ బి.సుగుణ మాట్లాడుతూ ప్రపంచ పాత్రికేయుల స్వేచ్ఛ దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమని సమాజం లో నాలుగో స్థంభం గా పిలువబడే విలేకరులు నిజాన్ని నిర్భయంగా వార్తలు వ్రాస్తూ ఎప్పటికప్పుడు ఆయా శాఖల అధికారులను, నాయకులను అప్రమత్తం చేస్తూ సమాజ సేవలో మామకమై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ వస్తున్నారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో వరదిగా ఉంటూ అందరిని సమన్వయం చేస్తూ సమాజంలో మంచిని మాత్రమే కోరుకునే ఏకైక వృతి జర్నలిజం అని విలేకరులుగా సేవలు చేస్తున్న ప్రతి ఒక్కరు వారి వృత్తిలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశిస్తూనాని ఈ సందర్భంగా తహశీల్దార్ బి.సుగుణ తెలిపారు.

ఈ సమావేశంలో నాయబ్ తహసిల్దార్ లక్ష్మీకాంత్,ఆర్.ఐ. తిరుపతయ్యా, విలేకరులు జనంసాక్షి విజయ్, కృష్ణయ్య సాక్షి,శాంతయ్య ఆంధ్రజ్యోతి,ఈనాడు యాదయ్య,వార్త సాయిలు, ఓమ్ ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.డి.ఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణిని ప్రారంభించిన : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ ప్రతినిధి మే 04 (జనంసాక్షి);** ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే ఉద్దేశ్యంతో సోమవారం మహబూబ్‌నగర్ పట్టణం రెవెన్యూ డివిజన్ కార్యాలయం (ఆర్.డి.ఓ)లో డివిజన్ స్థాయి ప్రజావాణిని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు, ఆర్.డి.ఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణిని నిర్వహించి ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు వారి సమస్యల పరిష్కారం కొరకు దూరంగా ఉండే కలెక్టర్ కార్యాలయానికి పోనవసరం లేదని, ఇప్పటినుండి వారి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్థానికంగా ఉండే ఆర్.డి.ఓ కార్యాలయంలో నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణిలో కూడా సమర్పించవచ్చని అన్నారు. ఆర్.డి.ఓ కార్యాలయంలో నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై అర్జీలను స్వీకరించి ప్రజల యొక్క సమస్యలను నిర్ణీత సమయంలో తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి వచ్చే అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, నీడ, కూర్చునేందుకు కుర్చీలు, మొదలగు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ నవీన్, మహబూబ్నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరాం, మున్సిపల్ శాఖ, విద్యశాఖ, వైద్యశాఖ, తదితర శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.





# కలెక్టరేట్ ప్రజావాణిలో కలకలం

**- పురుగుల మందు తాగిన రైతు**



**నారాయణపేట మే 4(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రైతు ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. కలెక్టరేట్ ప్రజావాణిలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామానికి చెందిన రైతు కనకప్ప పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. రైతు భూమి విషయంలో న్యాయం చెయ్యాలని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే సిబంది జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# వడదెబ్బతో యువకుడు మృతి

**వీపనగండ్ల, మే 5(జనంసాక్షి) :** వీపనగండ్ల గ్రామానికి చెందిన కుమ్మరి బాలస్వామి కుమారుడు అయిన కుమ్మరి బొడ్డుపల్లి మురళీ వయసు (45) పశువులను మేపుటకు వెళ్లి ఎండ దెబ్బకు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం సోమవారం ఉదయం సుమారు 05:30 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి స్పృహతప్పి పడిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేర్పించగా వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్సకోసం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సలహా ఇచ్చారు.జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. మురళి మృతికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.



# చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా**

**నారాయణపేట మే 4(జనంసాక్షి):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు. సోమవారం నారాయణపేట మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్ జూనియర్, అండర్ 16,18,20, మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ పోటీలను మున్సిపల్ చైర్మెన్ కొండా శ్వేత, వైస్ చైర్మెన్ మంజుల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే ఉద్యోగ అవకాశాల లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం వస్తుందని,అలాగే ఆరోగ్యంగా ఉంటార ని తెలిపారు. ఈ పోటీలలో జిల్లా నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఇందులో గెలుపొందిన 30 మంది క్రీడాకారులను ఈ నెల 11 - 17న హైదరాబాద్, హన్మకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ హారిక దేవి, ఈనాడు లక్ష్య కోచ్ జగదీశ్, మహేష్, టెక్నికల్ ఆఫీషియల్ బీరప్ప, రామకృష్ణ రెడ్డి పీడీ, వెంకట్, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.



# సింగిల్ విండో చైర్మన్‌ల పదవి కాలం పొడగింపు



**రేవల్లి, మే 4 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని అన్ని పిఏసిఎస్ లకు అధికారిక పిఐసి కమిటీల నియామకం తేది 14.02.2025 నాటికి ఉన్న ఎన్నికైన మేనేజింగ్ కమిటీలను పిఐసి కమిటీలుగా కొనసాగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పిఏసిఎస్‌ల సీఈఓలకు ప్రభుత్వం నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పిఐసి కమిటీగా కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు గోపాల్ పేట సింగిల్ విండో డైరెక్టర్ లోడే రఘు యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు నోటీసులు

**ఇటిక్యాల, మే 4 (జనంసాక్షి):** రైల్వే డబుల్ లైన్ నిర్మాణంలో భాగంగా రైల్వే ట్రాక్ వెంట ఉండే పంట పొలాల రైతులకు భూ రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. మహబూబ్‌నగర్ నుంచి డోన్ వరకు జరుగుతున్న డబుల్ ట్రాక్ రైల్వే పనుల్లో భాగంగా మండలంలోని గోపలదిన్నె నుంచి వేముల గ్రామం వరకు రైల్వే ట్రాక్ వెంట ఉండే 64మంది రైతులకు నోటీసులు అందజేసినట్లు వారు తెలిపారు. నోటీసులు అందుకున్న రైతులు ఈ నెల అరుణ గద్వాలలోని భూ రెవెన్యూ కార్యాలయంలో హాజరుకావాలన్నారు.

# శాస్త్రీయసాగు పద్ధతులను, అనుసరించడంవల్ల పంటలు లాభాల దారి

**- మట్టి ఆరోగ్యంపై అవగాహన రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు**



**మహమ్మదాబాద్, మే04 (జనంసాక్షి) :** ప్రజాపాలన ప్రగతిప్రణాళిక భాగంగా సోమవారం నాడు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి ఏవో నరేందర్, ముఖ్యఅతిథిగా సర్పంచ్ రామ్‌లాల్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులకు మట్టి ఆరోగ్య నిర్వహణ యొక్కప్రాముఖ్యతను వివరించారు.మట్టి పరీక్షలు చేయించుకొని,అందిన నివేదికల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంట దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుందని తెలిపారు.అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల మట్టి నాణ్యత తగ్గుతుందని, సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. అలాగే,రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను వివరించారు.ఈకార్డుల ద్వారా భూమిలోని పోషకాల స్థితి తెలుసుకొని,శాస్త్రీయసాగు పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.రైతుల సమస్యలు,పంటల పరిస్థితి,ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించగా,రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల మండల అధ్యక్షుడు నారాయణ,మాజీ ఎంపీపీ,శాంతి రంగ,చిన్నయపల్లి సర్పంచ్ శ్రీనివాస్ కంచన్పల్లి పల్లి సర్పంచ్ రాజశేఖర్,నంచర్ల సర్పంచ్ గాయత్రిదేవి,గిరిధర్ రెడ్డి,మైబయ్య,గోపాల్,కేశవులు,వ్యవసాయ విస్తరణ అధికారులు పవన్,నిఖిత,మౌనిక,రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# వెల్దంలో బిజెపి నాయకుల గెలుపు సంబరాలు

**వెల్దండ మే 04 (జనంసాక్షి) :** మూడు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి పార్టీ బంపర్ మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. దీంతో సోమవారం వెల్దండ మండల కేంద్రంలో స్వీట్లు పంచుకొని, పటాకులు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు కురిమిద్దె యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి పాల్గొన్నారు.ఆయనతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ శేఖర్ రెడ్డి, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,జంగయ్య యాదవ్, వార్డ్ మెంబర్ రాఘవరెడ్డి,శశిధర్ రెడ్డి ,వార్డ్ మెంబర్ రమేష్,జనరల్ సెక్రటరీ కంఠం రవి,రాచూర్ ఉపసర్పంచ్ గణేష్, పరమేష్. యాదయ్య. వెంకటేష్. కొండలు. రామకృష్ణ. జంగయ్య,శివ,రాజు, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, శ్రీశైలం, దశరథం, అనిల్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కౌన్సిలర్**



**చేర్యాల మే 04 (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని 12వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజ అన్నారు. పట్టణంలోని వార్డుకు చెందిన మాచర్ల లలిత, లక్ష్మీ, వెంకటేశం, బురగోని కవిత లకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సోమవారం లబ్దిదారులతో కలిసి కౌన్సిలర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. అర్హులైన పేద కుటుంబాలకి ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, కౌన్సిలర్లు వెలుగల దుర్గయ్య, పోతుగంటి ప్రసాద్, కొమ్ము రాజేశ్వరి, ఒగ్గు వెంకటమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలగల మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, మాచర్ల అంజయ్య, తుమ్మలపల్లి సంతోష్, శనిగారి బిక్షపతి, మున్సిపల్ వార్డు అధికారి అనిల్, ఎండి జాను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- ప్రజావాణిలో 116 దరఖాస్తుల స్వీకరణ**
**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి మే 04 (జనంసాక్షి);** ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు నిశితంగా పరిశీలించి, సమస్యను అర్థం చేసుకొని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో అర్జిదారుల దరఖాస్తులను పెండింగ్లో ఉంచరాదని, నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్, జిల్లా సంక్షేమం, భూ-సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 116 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు. కారుణ్య నియామకాలకు సంబంధించి ఖాళీ పోస్టుల వివరాలను మే 10లోపు పంపించాలి: కలెక్టర్. ప్రజావాణి అనంతరం కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారుణ్య నియామకాలకు సంబంధించిన ఖాళీ పోస్టుల వివరాలను అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల్లో ఉన్న ఆఫీస్ సబార్డినేట్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఖాళీ పోస్టుల వివరాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కేటగిరీల రోస్టర్ వారిగా నిర్ణీత ఫార్మాట్లో మే 10లోగా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారికి సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సహచర ఉద్యోగులు ఏదైనా



కారణాల వల్ల మరణించిన సందర్భంలో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కారుణ్య నియామకాల ద్వారా కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పిస్తున్నదని చెప్పారు. ఈ విషయాన్ని ప్రతి అధికారి మానవత్వంతో పరిగణించాలని, భవిష్యత్తులో ఎవరికైనా ఇలాంటి పరిస్థితులు రావచ్చని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, డి.ఆర్. డి.ఓ నర్సింహులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీదొడ్డిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కేటీదొడ్డి మే 04 (జనంసాక్షి):** మండలంలోని ఇర్కిచేడులో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు పక్షపాతని, పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని కోరారు. ధాన్యంలో తేమ శాతం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తామని ఆయన వెల్లడించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు, తూకం యంత్రాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, మాల్ రెడ్డి, డీలర్ జంగిలప్ప ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘం ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు

## ఘనంగా ఎంపీడీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు

**- హాజరైన బిజెపి రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



**ఉర్కొండ మే 04,(జనంసాక్షి);** మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కబడ్డీ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఊరుకొండ పేటలోని శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో డీకే అరుణమ్మ ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చన మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, ధర్మేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,ఓబీసీ అధ్యక్షులు బుచ్చయ్య, సుందర్ రెడ్డి, రేపానీ శ్రీనివాసులు,కొమ్ము శీను, మల్లేష్, గోపి, శివ, కిరణ్ నాయక్, రామాంజనేయులు, ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వింజపల్లి గ్రామంలో పిడుగుపాటుకు పాడి ఆవు మృతి



**కోహెడ మే 04 (జనంసాక్షి):** మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన రైతు ముత్యాల రవీందర్ రెడ్డికి చెందిన పాడి ఆవు ఆదివారం రాత్రి పిడుగుపాటుకు గురై మృతి చెందింది. సుమారు 80 వేల రూపాయల విలువ గల ఆవు మృతి చెందడంతో రైతు రవీందర్ రెడ్డి తీవ్ర ఆర్థిక నష్టపోయాడని సదరు రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయమే ప్రధాన జీవనోపాధిగా కొనసాగి స్తున్న రైతు కుటుంబం, ఆవు మృతితో తీవ్ర ఇబ్బందుల్లో పడిందని, గ్రామస్థులు ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 10 వేల జరిమానా




**నిజాంపేట, మే 4 (జనంసాక్షి) :** పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నాగర్కొమ్ముల గ్రామానికి చెందిన కర్నాల సంపత్ మద్యం సేవించి కారు నడుపుతున్నట్లు గుర్తించారు. అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరు పరచగా న్యాయస్థానం పదివేల నిర్మాణ విధించిందని ఎస్సై రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పులి మామిడి రాజుకు ఘన సన్మానం



**సదాశివపేట, మే 4 (జనంసాక్షి) :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును సర్పంచ్ సతీష్ ముదిరాజ్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సోమవారం సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును అనుచరులతో కలిసి తెర్పోల్ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పులిమామిడి రాజు చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా పులిమామిడి రాజు గుర్తింపు పొందారని అన్నారు. గ్రామాల అభివృద్ధి మరియు పట్టణాల ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. **పులిమామిడి రాజు మాట్లాడుతూ..** తనపై చూపిన గౌరవానికి సర్పంచ్ సతీష్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ ప్రభు సార్, మోహన్, ఉప సర్పంచ్ మల్లేశం, గుణాకర్, తాలెల్మ రాము, అఖిల్, సోమశంకర్, మొయిజ్ పాల్గొన్నారు.

## కడవేర్గులో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బడిబాట




**చేర్యాల మే 04 (జనంసాక్షి):** మండలంలోని కడవేర్గు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు పెంపుకై సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయులు గొంటి బుచ్చయ్య మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలతో పాటు, ఉన్నత విద్యార్హతలతో కూడిన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండటం, నాణ్యమైన నైతిక విలువలతో కూడిన విద్య లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తున్నదని దానిలో భాగంగా వేసవి సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభ రోజునే పాఠ్యపుస్తకాలు,నోటు బుక్స్,రెండు జతల యూనిఫాంలు అందిస్తున్నదని,ఈ విద్యా సంవత్సరం నుండి ఉదయం పూట అల్పాహారం ఏర్పాటు చేయబోతున్నదని అన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులు బడిఈడు పిల్లలను గ్రామ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.అజయ్ కుమార్, వి.వేణుగోపాల్, కొడిపల్లి ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ మున్సిపల్ 4 కో ఆప్షన్ కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక...



**నారాయణఖేడ్ మే 04 (జనంసాక్షి) :** నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కో ఆప్షన్ ఎన్నికల్లో నాలుగు కోఆప్షన్ మెంబర్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది, కాంగ్రెస్ పార్టీ కి స్పందించిన కౌన్సిలర్లు ఏకాభిప్రాయంగా ఎన్నుకున్నారు.

**ఎన్నికైన వారు :** మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం ముంతాజ్ సెట్ మైనారిటీ బి సి (ఈ), నర్సు గోండ, (బి) కురుమ, అర్ఫిన్ సుల్తాన్ మహమ్మద్ అబ్దుల్ మోహిజ్ , మైనారిటీ బిసి (ఈ)వీరశైవ లింగాయత్ శెట్టి రేష్మ శెట్టి శంకర్, బిసి(డి),ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేష్ కుమార్ శెట్కర్ లు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి కోఆప్షన్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ అభివృద్ధిలో మీయొక్క సలహాల్లో కీలకంగా వ్యవహరించాలని వారికి తెలియజేశారు.రాబోయే కాలంలో నారాయణఖేడ్ మున్సిపల్‌ను అన్ని రకాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్,వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కౌన్సిలర్లు బాణాపురం రాజు,రుక్మిణి గోపాల్ రెడ్డి,మహేష్ చౌహన్,షారుఖాన్, సజియ తరుణం ఎం ఎసుబుర్,ఫర్హాన బేగంమైతాబ్, వివేకానంద, సురేఖ,లక్ష్మణ్, విజయ్ బుజ్జి,నజీబ్,పి.రామ కృష్ణ మున్సిపల్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టులో పనిచేస్తున్న కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలి : గోపాలకృష్ణ



**వనపర్తి రూరల్, మే 04, (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాలో కోర్టులో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా లేబర్ ఆఫీసర్ (ఎ ఎల్ ఓ) చుక్క రవికి సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు.. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ... జిల్లా కోర్టులో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడంలేదని, అరకొరక జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారని, చెల్లించే జీతాలు కూడా తొమ్మిది నెలల నుండి చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థకు దిక్సూచి అయిన కోర్టులను శుభ్రం చేస్తున్న కార్మికుల జీతాలు చెల్లించకపోవడం శోషనీయమన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులకు జీతాలను అకౌంట్లో కాకుండా చేతికి అందించడం జరుగుతుందని ఇది చట్ట విరుద్ధం అని తెలిపారు. కార్మికులకు నెలకు కేవలం 8400 మాత్రమే చెల్లిస్తున్నారని అందులో 2400 పిఎఫ్ కట్ అవుతూ.. చేతికి మాత్రం 6000 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని.. కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు... తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి 9 నెలల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కురుమయ్య, కార్మికులు బాలీశ్వరమ్మ, సుజాత, యాదమ్మ, లలిత, మమ్మదిభీ, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో పురిగుడిసె దగ్ధం

**చిన్నశంకరంపేట: మే 3(జనంసాక్షి) :**



ప్రమాదవశాస్తు షార్ట్ సర్క్యులేట్ తో పురి గుడిసె సోమవారం పూర్తి దగ్ధమైన సంఘటన మండలంలోని మల్లుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటింబుకుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఇదే గ్రామానికి చెందిన అరికెల నాగమణి- రమేష్ నివాస పురిగుడిసె షార్ట్ సర్క్యూట్ పూర్తిగా దగ్ధం అయింది.నిత్యవసర వస్తువులు, బట్టలు, బంగారం,వెండి, లక్ష రూపాయల నగదు కాలిపోయాయి. ప్రభుత్వం బాధితులను ఆదుకొని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ ఇమ్మడి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజాపాలనలో భాగంగా రైతులు ఎరువుల వాడే విధానం పై అవగాహన



**శ్రీరంగాపూర్ మే 4 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రాణాలికలో భాగంగా వ్యవసాయ శాఖ తరపున నిర్వహించినటువంటి రైతు వారోత్సవాలు తేదీ 4 మే 2026 నుండి 9 మే 2026 లో భాగంగా ఈరోజు భూమి ఆరోగ్యం ఎరువుల సమతుల్యం ఉపయోగం సేంద్రియ సాగు గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం హైమావతి, ఏఈ కిరణ్, ఏఈఓ శివకుమార్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## రైతుల సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత.. ఎమ్మెల్యే



**వెల్దండ మే 04 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, కల్వకుర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, డిసిసి కార్యదర్శులు మోతిలాల్ నాయక్, శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, నాయకులు పుల్లయ్య, కిష్టాల్, ఎండి రషీద్, హమీద్,ఫూల్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**ఇటిక్యాల, మే 4 (జనంసాక్షి):** రానున్న ఖరీఫ్ సాగులో పంట సాగు కోసం భూసార పరీక్షలు చేసి, పంట మార్పిడి పై రైతులు దృష్టి పారించాలని వ్యవసాయ అధికారి రవి రైతులకు సూచించారు. పంటలకు తక్కువ స్థాయిలో యూరియా వాడాలని, సాగు ఖర్చు తగ్గించాలని, పంటల సాగుకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేటి నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా సోమవారం మొదటి రోజు మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి స్థానిక సర్పంచ్ డేవిడ్. పంచాయతీ కార్యదర్శి మోహన్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి రైతు వేదికలో రైతు వారోత్సవాలను నిర్వహించారు. అదేవిధంగా ఉదండాపురం. సాతర్ల. చాగాపురం. ఇటిక్యాల. పెద్దదిన్నె గ్రామాల క్లస్టర్లలో రైతు వేదికలలో గ్రామాల ఏఈఓ ల ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మొదటి రోజు నేల ఆరోగ్యం. ఎరువుల వినియోగం. సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు




తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చు తగ్గించాలని మరియు పంట మార్పిడి పాటించాలని రైతులకు వివరించారు. అలాగే వానకాలంలో ప్రభుత్వం సూచించిన సన్న రకాలను మాత్రమే సాగు రైతులు సాగు చేసుకోవాలని సూచించారు. అలాగే నానో యూరియా వాడాలని, సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయ చేయాలని రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్. చరవాణి అప్డేషన్ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు. గ్రామాల ఏఈవోలు. సర్పంచులు పాల్గొన్నారు.

## ఖిల్లా 10లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**- చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలి**
**- తహసిల్దార్ బి.సుగుణ**
**- మండల విద్యాధికారి జయశంకర్**

**ఖిల్లా ఘనపురం, 4, మే, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక మండలం విద్యాధికారి కార్యాలయంలో సోమవారం పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం మండల విద్యాధికారి జయశంకర్ సమక్షంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ బి. సుగుణ పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతూ మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని చదువే లక్ష్యంగా ముందుకు సాగాలని భవిష్యత్తులో దేశానికి అధికారులుగా అవుతారని ఆశిస్తున్నానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం ఎంఈఓ జయశంకర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చదివే లక్ష్యంగా విద్యార్థులు తీసుకొని ముందుకు సాగాలని మీ గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేర్లు భవిష్యత్తులో తేవాలని ఆయన అన్నారు. అనంతరం మండలంలో మొదటి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి హరిహరన్ మార్కులు 543 మామిడి మాడ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి మానస 542 తెలంగాణ మోడల్ స్కూల్ డీకే తండా, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థి నందకిషోర్ మార్కులు 539 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోలిపురం లకు శాలువాలతో సత్కరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయశంకర్, మామిడి మాడ సర్పంచ్ బాల్ లింగం ,ఉపసర్పంచ్ చంద్రయ్య, ఉపాధ్యాయుల సంఘం






అధ్యక్షులు రవీందర్, శ్రీనివాసులు, రాములు, మద్దిలేటి, రాజశేఖర్, ఎమ్మార్పీ సభ్యులు వెంకటేష్, రాములు, తిరుపతయ్య, పవన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలు



**కోహెడ మే 03:(జనంసాక్షి):** మండలంలోని కూరెళ్ల గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ హాజయ్యారు. కూరెళ్ల గ్రామంలో గత నాలుగు రోజులుగా గ్రామదేవతలైన పోచమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ గ్రామ వాస్తవ్యులు స్వచంద సంస్థ అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఇంత పెద్ద కార్యక్రమం చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మార్గం తిరుపతి,వార్డు సభ్యులు బండారి సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల వెంకటేశ్వర్లు ,బిజెపి సీనియర్ నాయకులు కొండేటి నగేష్, మాజీ వార్డు సభ్యులు బండారి నరేష్, బండారి సుధాకర్ ,చేపూరు అజయ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి

### ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- ప్రజావాణికి మొత్తం 47 అర్జీలు
- సెల్ఫ్ ఎన్యూమరేషన్ పై పెద్ద ఎత్తున ప్రచారం అవసరం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల నడిగడ్డ,మే 4 (జనంసాక్షి);** ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

## కొన్ని మెలకువలతో అధిక దిగుబడులు సాధ్యం



**వడ్డేపల్లి మే 4 (జనంసాక్షి) :** రైతులు కొన్ని మెలకువలు పాటించటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి రాధ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో రైతు సంక్షేమ వారోత్సవాలు నిర్వహించ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు.. రైతులు సేంద్రియ వ్యవసాయం, ఆయిల్ ఫామ్ తోటలపై ద్రుష్టి పెట్టాలని అన్నారు. భూమిలో సారం తగ్గకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేయనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీలో బీజేపీ గెలుపు సంబరాలు



**వడ్డేపల్లి మే 4 (జనంసాక్షి) :**
వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బోయ రామకృష్ణ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆఫీసులో ఈనెల 10వ తారీఖున భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు మూడోవ సారి ప్రధాన మంత్రి అయిన తరువాత మొదటి సారి తెలంగాణకు రానున్నారు . హైదరాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగసభలో ప్రసంగించడానికి వివిధ అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు చేయడానికి వస్తున్నారు. ఈ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈరోజు వెలువడుతున్న 5 రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలలో బీజేపీ 3 రాష్ట్రాల్లో గెలుపు దిశగా సాగుతున్న తరుణంలో వడ్డేపల్లి మున్సిపాలిటీలో బాణసంచా కాలుస్తూ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే రాజగోపాల్ గారు, జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అయ్యారాజు, సంజన్న గౌడ్ , మున్సిపాలిటీ కార్యకర్తలు రాముడు, ఈశ్వర్, ధురేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో బిజెపి నాయకుల సంబరాలు



**ఖిల్లా ఘనపురం, 4, మే, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో బిజెపి పార్టీ మండల శాఖ నాయకుల సమక్షంలో ఐదు రాష్ట్రాలలో జరిగిన శాసనసభ ఎన్నికలు సోమవారం ఫలితాలలో భాగంగా ఐదు రాష్ట్రాలలో జరిగిన ఫలితాలలో మూడు రాష్ట్రాలలో వెస్ట్ బెంగాల్, ఒరిస్సా, పూడిచెర్రీ, రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగరవేయడంతో స్థానిక బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా భాన సంచారాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిజేపి మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్,కరిగేలా గోపాల్, విక్రమ్, వెంకటేష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుల ధ్యేయం

**- వనపర్తి అదనపు ఎస్పీ రాజేష్ మీనా**

**వనపర్తి, బ్యూరో మే 4 (జనంసాక్షి) :** ప్రజల సమస్యలను నేరుగా విని వాటికి తక్షణ పరిష్కారం చూపడమే పోలీసుశాఖ ప్రధాన బాధ్యత అని వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



**భరోసా వేదిక:** ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసేందుకు ప్రజావాణి ఒక గొప్ప వేదికగా నిలుస్తోందని, పోలీసుల పై ప్రజల్లో విశ్వాసం పెంచడమే తమ లక్ష్యమని ఏఎస్పీ తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం చేసే విషయంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని, ప్రజలు పోలీసు యంత్రాంగంపై నమ్మకం ఉంచి తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన ధ్యేయమని రాజేష్ మీనా స్పష్టం చేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 11 ఫిర్యాదులు స్వీకరణ, సత్వర పరిష్కారానికి ఆదేశాలు

**- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**



**గద్వాల నడిగడ్డ,మే 4 (జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారుల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందేలా వ్యవహరించాలని తెలిపారు. గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో మొక్కజొన్న పంట కాలిపోయిన అంశం 1, భర్తల వేధింపులకు సంబంధించినవి 2, గొడవలకు సంబంధించినవి 2, భూ వివాదాలకు సంబంధించినవి 2, ఇతర అంశాలకు సంబంధించినవి 4, మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించబడినవి అని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కుంట కట్టను ధ్వంసం చేసిన వారిపై

# చర్యలు తీసుకోవాలి : బిఆర్ఎస్ నాయకులు

**వనపర్తి రూరల్, మే 04, (జనంసాక్షి) :** వనపర్తి మండలం, కాశీంనగర్ గ్రామానికి సంబంధించిన మినుము కుంట కట్టను కాంగ్రెస్ నాయకుడు ధ్వంసం చేసిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ సోమవారం రైతులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ కుంట కట్టను పునరావృతం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ నాయకులు, రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... కాశీంనగర్ గ్రామానికి చెందిన మినుము కుంట, పుల్లయ్య కుంట అనే కట్టను గ్రామంలోని ఓ కాంగ్రెస్ నాయకుడు తన పంట పొలంలో ఉందని ధ్వంసం చేస్తున్నాడు. ఈ కుంటకు గత 20 సంవత్సరాల నుండి పనికాహార పథకం, మిషన్ కాకతీయ పథకం కింద పనులు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కట్టకు తూము, అలుగు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కట్ట తొలగించడం వల్ల రైతులు పొలాల దగ్గరికి వెళ్లడానికి, కింది భాగంలో ఉన్న బోర్లకు భూగర్భ జలంకు సంబంధించిన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. 100 సంవత్సరాలుగా తాతా ముత్తాతల నుండి పొలాల దగ్గరికి కట్టపై నుండి నడుచుకుంటూ వెళ్తున్నామని, ఈ కట్ట తీసి



వేయడం ద్వారా వందల ఎకరాలకి సంబంధించిన రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కట్టకు సంబంధించిన మట్టిని పక్కనే ఉన్న బావిని పూడ్చి వేయడం జరిగిందని, ఈ బావిని పూడ్చడంతో గ్రామదేవతలకు సంబంధించిన పూజ వస్తువులను కడగడానికి బావి దగ్గరికి వెళ్లడానికి బాట నిలిచి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కట్టని యధావిధిగా పునరావృతం చేయాలని అధికారులని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, నాయకులు రఘు వర్ధన్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాలరాము, ఉల్లెందుల రాములు, ఉల్లెందుల ఎర్రన్న.మ, ఉల్లెందుల తిరుపతయ్య, గుండె మోని మధు, గుండెమోని, బాలరాజు, గుండెమోని హను





మంతు, గుండెమోని ఆనంద్, నక్కనమోని చిన్న రాము, నక్కనమోని మహేష్, నక్కనమోని నరేష్, రేవల్లి వెంకటయ్య, నక్క బుడ్డమ్మ, నక్కనమోని శివకుమార్,సంఘనమోని కురుమూర్తి, పెద్దగూడెం రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దేవదేవుడి రథోత్సవం

**- హాజరైన ఎమ్మెల్యే, ప్రముఖులు**





**శివ్వంపేట మే 4 (జనంసాక్షి) :** మండల పరిధిలోని దొంతి గ్రామంలో అతి పురాతనమైన వేణుగోపాల స్వామి వారికీ ప్రతి సంవత్సరం మే మాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే సోమవారం వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రధాన పూజారి గోపాలకృష్ణ శర్మ, పూజారులు, ఆలయ ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మొదటగా వారు దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామివారిని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీదేవి, భూదేవి సమేతంగా వేణుగోపాలస్వామి వారిని పల్లకిపై కూర్చుండబెట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణగా తిప్పినారు. తర్వాత ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు స్వామివారిని పల్లకి పైనుంచి రథోత్సవం మీదికి ఎక్కించి అంగరంగ వైభవంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా రథోత్సవాన్ని ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవ ఊరేగింపులో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి మంగళ హారతులు ఇస్తూ, స్వాగతం పలుకగా, మరికొందరు భక్తులు, యువకులు మేళా తాళాలు, వాయిద్యాలు బ్యాండుల ముందు నృత్యాలు చేశారు. అదేవిధంగా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, స్థానిక ఉపసర్పంచ్ భవనగారి శ్రీనివాస్ పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి, యువతీ యువకులు, చిన్నారులు పాటల కూడిన నృత్యాలు అవీ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**స్వామివారి దర్శించుకున్న ఎమ్మెల్యే, ప్రముఖులు :**

మండల పరిధిలోని దొంతి గ్రామంలో జరుగుతున్న శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాలు చివరి అంకానికి చేరుకున్నాయి. సోమవారం స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, పులిమామిడి నవీన్ గుప్తా, మాధవ రెడ్డి, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, పులిమామిడి నవీన్ గుప్తా, లక్ష్మీకాంతం, సర్పంచ్ మౌనిక మురళీకృష్ణ, ఉప సర్పంచ్ భావనగారి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సుధీర్ రెడ్డి, వంజరి రాహుల్, వంజరి నరేష్, పేర్క వెంకటేశం, ఆముద యాదగిరి, బజరంగీ అంజి, ఆలయ ధర్మకర్తలు అమరేందర్ రెడ్డి, సంజయ్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు పవన్ కుమార్ రెడ్డి, ఆనంద్, దయానంద్, నరసింహులు, శ్రీకాంత్, రమేష్ లు దేవాలయంలో స్వామివారి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలకు వచ్చిన భక్తులకు త్రాగునీటి వసతి ఏర్పాటు చేసి, వాటర్ బాటిలను పంపిణీ చేశారు. రాథన్ని వెలిచలా సుధాకర్ పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ రథోత్సవానికి దొంతి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవదేవుడి దర్శనంతో తన్మయత్వం పొందారు.

# పేదల కల.. నిజమైన వేల



**పాపన్నపేట, మే 4 (జనంసాక్షి) :** పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిజమవుతుందని పాపన్నపేట గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పాపన్నపేటలో అచ్చుకట్ల రాణి రమేష్ నూతన గృహన్ని ఆమె అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీవో విష్ణువర్ధన్,హౌసింగ్ ఏఈ అరుణ్ ప్రసాద్ గౌడ్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ సద్దామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు .

## నూతన వేబ్రిడ్జ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**వెల్దండ మే 04 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వే బ్రిడ్జ్ ను ప్రారంభించారు. నిర్వాహకులు కాడురామ్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, రవీందర్ నాయకులు ఏర్పాటు చేసిన అత్యధిక సాంకేతిక నిర్మాణానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం, మైనింగ్ మరియు తయారీ పరిశ్రమలలో సరుకులు కొనుగోలు లేదా అమ్మకం సమయంలో సమయాన్ని ఆదా చేసి, మోసాన్ని తగ్గించి, డేటాను సేవ్ చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్,డిసిసి ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీను, నాయకులు పర్వత్ రెడ్డి, హరికిషన్, పుల్లయ్య, ఎండి రషీద్, ఈదులపల్లి శ్రీనివాసులు, రఘుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించండి

**- తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కీర్తన విట్టల్ రెడ్డి**



**తూప్రాన్ మే 4 (జనంసాక్షి):** కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఆ మ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కీర్తన విట్టల్ రెడ్డి తెలిపారు. దండుపల్లిలో తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ యంజాల కీర్తన విటల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సహకార సొసైటీ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని ఏ సమస్య ఉన్న తనకు తెలుపాలని ఆమె కోరారు రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి తహసిల్దార్ ఆంజనేయులు మాజీ ఎంపీపీ పురం నవనీత రవి మండల వ్యవసాయ అధికారి స్రవంతి వైస్ చైర్మన్ కృష్ణ, సర్పంచులు అనూష భాస్కర్, నాగరాజు, మన్నే కళ్యాణ్, జీడిపల్లి కృష్ణ, అగ్రహారం వెంకటేష్, రంగాయపల్లి యాదగిరి వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రతినిధులు జావేద్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు వేదికలలో రైతు వారోత్సవాలు





**కొల్చారం, మే 4,(జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ˇలో భాగంగా మండలంలోని 5 రైతు వేదికలలో రైతు వారోత్సవాలు నిర్వహించడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు పలు అంశాలను గురించి చర్చించారు ప్రకృతి వ్యవసాయం, వరి పంటలో వచ్చే చీడ పీడ గురించి, మార్కెట్ ప్రేఫరెడ్ గురించి, సమతుల్య ఎరువుల వినియాగం, మట్టి నమూనా సేకరణ, మట్టి నమూనా కార్డు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సైంటిస్ట్ డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్. రాజేంద్ర మరియు ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. రుద్రమూర్తి కూల్చారం, పోతిరెడ్డిపల్లి, జలల్పూర్, అంశానపల్లి సర్పంచులు, ఉపసర్పంచులు, రైతులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రకృతి వ్యవసాయ కృషి సఖిస్, రెవెన్యూ డిపార్ట్మెంట్, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, రైతులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి



**కొల్చారం, మే 4,(జనం సాక్షి):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని 5 రైతు వేదికలలో రైతు వారోత్సవాలు నిర్వహించడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు పలు అంశాలను గురించి చర్చించారు ప్రకృతి వ్యవసాయం, వరి పంటలో వచ్చే చీడ పీడ గురించి, మార్కెట్ ప్రేఫరెడ్ గురించి, సమతుల్య ఎరువుల వినియాగం, మట్టి నమూనా సేకరణ, మట్టి నమూనా కార్డు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సైంటిస్ట్ డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్. రాజేంద్ర మరియు ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. రుద్రమూర్తి కూల్చారం, పోతిరెడ్డిపల్లి, జలల్పూర్, అంశానపల్లి సర్పంచులు, ఉపసర్పంచులు, రైతులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రకృతి వ్యవసాయ కృషి సఖిస్, రెవెన్యూ డిపార్ట్మెంట్, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే కొంగోడు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవెత్తలు ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్. సతీష్ మరియు సిహెచ్. రమ్యశ్రీ పాల్గొని రైతులకు పంటలలో నీటి యాజమాన్యం పద్ధతుల గురించి, పచ్చి రొట్టె ఎరువుల వాడకం, పంట మార్పిడి తదితర అంశాలను గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, రైతులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులపై మున్సిపల్ పాలకవర్గం సమావేశం




**చేర్యాల మే 04(జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలో నెలకు సమస్యల పరిష్కారం కోసం సోమవారం చేర్యాల మున్సిపల్ పాలకవర్గం, అధికారులు సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనుల శ్రీకారానికి తీర్మానం చేశారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయం పునరుద్ధరణ, పారిశుద్ధ్య కార్మికులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీత భత్యాలు, వాహనాలు మెంటేనెన్సు, డ్రైనేజి, సీసీ రోడ్లు, తదితర పనులపై సమీక్షించి తీర్మానాలు చేశారు. ఈసందర్భంగా సిఐ బానోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియంత్రణ, త్రిబుల్ రైడింగ్ వంటి అంశాలను నియంత్రించుటకు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పసర్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్పర్సన్ మేడిశెట్టి ఉమ, కౌన్సిలర్లు ఒగ్గు వెంకటమ్మ, పోతుగంటి ప్రసాద్, వెలుగల దుర్గయ్య, వీరబత్తిని సదానందం, కొమ్ము రాజేశ్వరి, కమలపురం గీతాంజలి, ఎండి. ఎజాజ్ అహ్మద్, మొహ్మద్ షరీఫా బేగం, నిమ్మ సుప్రజా, భూనాద్రి సురేష్, కమిషనర్ నాగేంద్ర కుమార్, సీఐ బానోతు రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.